
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 27 ఏప్రిల్ 2024 12 పేజీలు

## కల్తీ ఐస్‌క్రీమ్‌లు..
# తిన్నారో రోగాల పాలే..

సూర్య మెట్‌పల్లి

- తుఫ్రాన్ కేంద్రంగా తయారీ.. పల్లెల్లో అమ్మకం
- పట్టించుకోని అధికారులు
- అనారోగ్యం పాలవుతున్న ఐస్‌క్రీమ్ ప్రియులు

2 లో..




# బ్రిటిషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్

- ఇటలీ నేతలు నడిపిస్తున్న పార్టీ కాంగ్రెస్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

సూర్య -మానకొండూర్

కాంగ్రెస్ పార్టీని బ్రిటిషోడు స్థాపించాడని ఐ.ఎన్.సీ అంటే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్.మానకొండూరు మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా దళిత సమ్మేళ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ హాజరై మాట్లాడారు.ఐఎన్ సీ అంటే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. బ్రిటీష్ పార్టీని (మిగతా 2లో)



## రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న
# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- కేసీఆర్‌కు అధికారం పోగానే ప్రజలు గుర్తుకు వస్తున్నారు
- మీలో ఒకడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు కృషి చేయాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం,చీర్లవంచ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన (మిగతా 2లో)



# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం (మిగతా 2లో)

# ఈతకు వెళ్లిన బాలుడు మృతి..

- తల్లి రోదనలు చూసి గ్రామస్తుల కంటతడి..

సూర్య బోయినపపల్లి

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లిన బాలుడు మాణితేజ (12) మృతి చెందిన సంఘటన గ్రామంలో (మిగతా 2లో)



# కల్తీ ఐస్ క్రీమ్‌లు... తిన్నారో రోగాల పాలే...

సూర్య మెట్‌పల్లి

**ఐస్ క్రీం ప్రియులు.. హాట్ సమ్మర్ లో .. కూల్ ఐస్‌క్రీం లాగిస్తున్నారా?, మీ పిల్లలు మారం చేస్తున్నారని ఐస్‌క్రీం తినిపిస్తున్నారా? అయితే మీరు డబ్బులతో రోగం కొనితెచ్చుకున్నట్టే. ఎందుకంటారా.. ఓసారి మేము చెప్పేది వినండి...**

ఐస్ క్రీమ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చిన్న, పెద్ద అనే తేడా లేదు. అంతా ఐస్ క్రీమ్స్ ని లైక్ చేస్తారు. పైగా ఇప్పుడు అసలే సమ్మర్. దీంతో ఐస్ క్రీమ్స్ కి మరింత డిమాండ్ పెరిగింది. మండుటెండల్లో చల్లచల్లని ఐస్ క్రీమ్ తింటే ఆ మజానే వేరు. అయితే, ఐస్ క్రీమ్ లవర్స్ జాగ్రత్త పడాల్సిందే. పిల్లలు అడిగారు కదా అని వెంటనే ఐస్ క్రీమ్ కొనిచ్చారో ఇక అంతే సంగతులు. ఐస్ క్రీమ్.. ఆరోగ్యం పాలిట శాపంగా మారుతోంది. ఎందుకంటే..కాసుల కక్కుర్తితో కొందరు కేటుగాళ్లు ఐస్ క్రీమ్ లను కల్తీ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి తమ జేబులు నింపుకుంటున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించరు. అపరిశుభ్ర వాతావరణం. హానికారక, ప్రమాదకర కెమికల్స్ వినియోగం. ఇదీ చాలా చోట్ల జరుగుతున్న తంతు. పైనేమో బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీ లేబుల్స్ ఉంటాయి. లోనేమో నాసిరకపు సరుకు ఉంటుంది. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా కల్తీ చేసిన ఐస్ క్రీమ్స్ ను మార్కెట్ లో అమ్మేస్తున్నారు మోసగాళ్లు వివిధ బ్రాండ్ల పేరుతో అమ్ముతున్న ఐస్ క్రీమ్ ల తయారీలో కేటుగాళ్లు కల్తీ చేస్తున్నారు. అక్రమార్జన కోసం వక్ర మార్గాలు పడుతున్నారు. గతంలో తెలంగాణలో పలు చోట్ల కల్తీ ఐస్ క్రీమ్ ల కలకలం రేగింది. పోలీసుల దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. అపరిశుభ్ర వాతావరణంలో విషపూరిత రసాయనాలు, హానికరమైన రంగులు కలిపి ఐస్ క్రీమ్ లు తయారు చేసి మార్కెట్ లో విడుదల చేస్తున్నారు. కల్తీ ఐస్ క్రీమ్ కేంద్రాల పై హైదరాబాద్ నగరం లో పోలీసుల దాడులు నిర్వహించి నాణ్యత లేని ఐస్ క్రీమ్ కేంద్రాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఆ సంఘటనను మరువక ముందే మెట్‌పల్లి ప్రాంతంలో ఎలాంటి నాణ్యత, తయారు తేదీ లేని ఐస్ క్రీమ్ లు "సూర్య దినపత్రిక" కెమేరాకు చిక్కాయి..



**తుఫ్రాన్ కేంద్రంగా తయారి.. విలేజ్ లో అమ్మకం..**

నాణ్యత లేని ఐస్ క్రీమ్ లు సిటీలో తయారు చేస్తూ విలేజ్ లలో విక్రయిస్తున్నారు. అయితే ఐస్ క్రీమ్ ల తయారీలో నాణ్యత ప్రమాణాలు మాత్రం పాటించడం లేదు. మెదక్ జిల్లా తుఫ్రాన్ కు చెందిన ఐస్ క్రీమ్ కంపెనీ పట్టణంలో పలు చోట్ల ఐస్ క్రీం కేంద్రాలను ఏర్పాటు చేసుకొని కొంతమంది పనివాళ్ళ ద్వారా బండ్లు ఏర్పాటు చేసుకొని మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో ఐస్ క్రీమ్ లను విక్రయిస్తున్నారు. ఇలా విక్రయిస్తున్న ఐస్ క్రీమ్ లను "సూర్య దినపత్రిక" రిపోర్టర్ పరిశీలించగా ఐస్ క్రీమ్ లు పలు రకాల కలర్స్ లలో నాణ్యత లేకుండా బూజు పట్టి, ఒక రకమైన నూరుగుతో ఎలాంటి తయారి తేదీ లేకుండా కేవలం కంపెనీ పేరుతో దర్శనమిచ్చాయి.

**అధికారులు, నాయకుల అండ దండ ...**

ఇలా నాణ్యత ప్రమాణాలు లేని ఐస్ క్రీమ్ లను పరిశీలించిన "సూర్య దినపత్రిక" ఇలాంటి ఐస్ క్రీమ్ లు విక్రయించడం ద్వారా పిల్లలు అనారోగ్యం బారిన పడితే ఎవరు బాధ్యులు అని ఇవి విక్రయించడానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారని సూపర్వైజర్ ను ప్రశ్నించగా సంబంధిత అధికారులకు డబ్బులు ఇచ్చామని, మా సారుకు అధికారులు, అధికార పార్టీ నాయకులు అండగా ఉన్నారని. (కొందరు అధికార పార్టీ నాయకుల పేర్లు చెబుతూ) మా కంపెనీనీ ఎవరు ఏమి చేయలేరని సంచలన వ్యాఖ్యలు చేశాడు.

**చర్యలు తీసుకునేది ఎవరు...?**

ఇలా పట్టణంలో పాటు పలు ప్రాంతాల్లో నాణ్యత లేని ఐస్ క్రీమ్ లు విచ్చల విడిగా విక్రయిస్తుంటే సంబంధిత అధికారులు మాత్రం ఈ ఐస్ క్రీమ్ తయారి దారులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానాలు విధించి వదిలేశారు. మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపడుతున్న సమయంలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి తనిఖీలు నిలిపివేయాలని చెప్పడంతో అధికారులు అక్కడి నుండి వెళ్లిపోయినట్లు సమచారం.. అయితే ఐస్ క్రీమ్ కంపెనీ నిర్వాహకుడు పట్టణానికి వచ్చి మున్సిపల్ అధికారులకు, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులకు భారీగా ముడుపులు ముట్టజెప్పినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. ఈ నాణ్యత లేని ఐస్ క్రీమ్ లు విక్రయిస్తున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తే, అధికార పార్టీ నాయకులు అండగా నిలిస్తే చర్యలు తీసుకునేది ఎవరు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసి ప్రధాని హెూదాను మరిచి ఇష్టానుసారంగా మోడీ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు.జన్ దన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోసం చేశారని, జీఎస్టీ పేరిట పేద ప్రజలను దోచుకుంటున్నారని, ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మతాన్ని అడ్డుపెట్టుకొని గెలవాలని చూస్తుందని, శ్రీరాముడు అందరివాడు, ఆదర్శమూర్తి. మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని మన తాత ముత్తాతల కాలం నుండి శ్రీరాముడికి కళ్యాణం చేస్తున్నామని శ్రీరాముని కొలుస్తున్నామన్నారు.త్రేతాయుగం నుండి కొలుస్తున్న శ్రీరాముడికి మొన్న స్థాపించిన బిజెపి కి ఏం సంబంధం అని ప్రశ్నించారు. బిజెపి వారు రాముడి అక్షింతలతో,రాముడి పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతానని అన్నారని,అది సాధ్యం కాదని హరీష్ రావు అనే వ్యాఖ్యానించడం చూస్తే వారు రైతులకు రుణమాఫీ కాకుండా చేయాలని చూస్తున్నారన్నారని అవగతం అవుతుందని అన్నారు. హరీష్ రావు రైతు రుణమాఫీ పై సవాల్ చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారని హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ, బిజెపి



వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.గత పాలకులు మన ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, వేములవాడ వెనక బాటుతనానికి కారణమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి మంత్రులంతా సమన్వయంతో అప్పులకుప్పగా ఉన్న రాష్ట్రాన్ని ఒక గాడిలో పెడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నారని,రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీని పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని కూలదోస్తామని వారు అనే వ్యాఖ్యలు చాలా విడ్డూరంగా ఉన్నాయని,ప్రజలు తమకు బుద్ధి చెప్పిన కానీ గోతికాడి నక్కలా చూస్తున్నారని, అయినా ప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టడం మీ వల్ల కాదని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. గత ఎన్నికల్లో 39 స్థానాల్లో గెలిచిన ఎమ్మెల్యేల్లో కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదని, మనోధైర్యం కోల్పోయి ఎంపీలు,ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లో చేరుతుంటే ఇంకా మేము అధికారంలోకి వస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయాక కేసీఆర్ బస్సు యాత్ర మొదలు పెట్టారని,గత 10 సంవత్సరాలు ప్రగతి భవన్ ఫామ్ హౌస్ కే పరిమితమై నేడు అధికారం పోగానే ప్రజలు గుర్తు వస్తున్నారని, వారి తీరు చూస్తుంటే 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లుందన్నారు. మీ పార్టీలో నుండి తెలంగాణ పదాన్ని తీసేసినప్పుడే తెలంగాణ ప్రజల పేగు బంధం నుండి మీరు దూరమయ్యారని దుయ్యబట్టారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయానికి కృషి చేయాలన్నారు.గతంలో ఏ విధంగానైతే మీ మధ్యలో ఉన్నానో ప్రస్తుతం కూడా అలాగే ఉన్నానని, ఇక్కడి ప్రాంతంలో ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి కనకయ్య,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెర్ల మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఇటిక్యాల లింగయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షుడు బోనాల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్నాల గణేష్,వైస్ ఎంపీపీ వనపర్తి దేవరాజు,ఎంపీటీసీ లు బాస రాజశేఖర్,గాలిపల్లి సువర్ణ-స్వామి,వనపట్ల ప్రభాకర్,ఎర్రం సత్తయ్య,ఎర్రం ఆగయ్య,కుర్మ రవి,మారం రాములు,మధు, పలు గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఇటలీ నేత ఏలుతున్నరని అన్నారు. పేరులోనే భారతీయతను సంతరించు కున్న పార్టీ బీజేపీ అన్నారు.ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ అని మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడు ంది అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే పేదలు సహా ఎవరు చనిపోయిన వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ గత పది సంవత్సరాలుగా ఒక్క కుంభకోణం లేకుండా నీతి నిజాయితీతో మోడీ పాలన సాగుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఉన్నత స్థానాన్ని కల్పించిన గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. కరోనా సమయంలో దేశ మొత్తం ఆగమాగం అవుతుంటే ఉచిత వ్యాక్సిన్లు అందించి ప్రజలకు నేను ఉన్న అంటూ భరోసాను ఇచ్చిన పార్టీ బీజేపీ అన్నారు.రేషన్ బియ్యం మరో ఐదు సంవత్సరాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో వైకుంఠధామాలతోపాటు సిసి రోడ్లు, మరుగుదొడ్లు,ఉచిత గృహాలు, జాతీయ రహదారులు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న బీజేపీ పార్టీకి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని పార్లమెంటుకు మరోసారి పంపాలని ఆయన అభ్యర్థించారు.దళితుల కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీని ఎలక్షన్ వస్తేనే బీజేపీ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ దళిత వ్యతిరేక పార్టీ అని ఆరోపిస్తారని బండి సంజయ్ మండిపడ్డారు. గిరిజన మహిళను దేశానికి రాష్ట్రపతి చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, ఎస్సి, మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,కొప్పు భాష,మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,సొల్లు అజయ్ వర్మ,రంగు భాస్కరచారి,గుర్రాల వెంకట్ రెడ్డి,కత్తి ప్రభాకర్ గౌడ్,కంది రాజిరెడ్డి, మార్కొండ రమేష్ పటేల్, సుమతి, ఉష కోయిల రమేష్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలను, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 160 పోలింగ్ కేంద్రాలకు 188 పోలింగ్ బృందాలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్ , బి.గంగయ్య, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్, డీఈవో మాధవి, ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్, ఈడియం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లిన బాలుడు మృతి..

(మొదటి పేజీ తరువాయి)

విషాదఛాయలు నెలకొన్నాయి. శుక్రవారం చేపూరి మాణితేజ బాలుడు తండ్రి గంగయ్య తో ఈత నేర్చుకొనుటకు వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లగా ఈత నేర్చుకునే క్రమంలో నీటిలో మునిగిపోయాడు. సంఘటనా స్థలంలో బాలుడి ని మిగతా జీవిగా చూసి తల్లి తిరుమల రోధనలు మిన్నటి నాయి , ఆ తల్లి రోదనలు ఆపడం ఎవరి తరం కాలేదు గ్రామస్తులు కంటతడి పెట్టారు.ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో రిస్క్ టీం ద్వారా మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో " మెడికో కంపెనీ ప్రాంగణ నియామకాలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మెడికో బృందం ప్రాంగణ నియామ కాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామ కాలలో శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాల బి. ఫార్మసీ, ఎం ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఎంపికయ్యారు. ప్రాథమిక రాత పరీక్ష, సాంకేతిక పరీక్ష, వ్యక్తిత్వ పరీక్ష అనే మూడు విడతల్లో అభ్యర్థులను పరీక్షించి,ఎంపిక నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాల్లో 34 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ మెడికో ప్రాంగణ నియాకు కాల్లో తమ విద్యార్థులు 34 మంది ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ... మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపికైన విద్యార్థుల బృందాన్ని, దీనికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. రామ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు వంగకు నియామకాల్లో ఉత్తముప్రతిభ కనపరిచారని, 21 లక్షల వార్షిక వేతనంతో ప్రాంగణ నియామకాల్లో ఎంపికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో తమ కళాశాలకి మరిన్ని ప్రాంగణనియామకాలు తీసుకు వస్తామని, అవకాశాలను అంది పుచ్చుకోవడానికి విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచిస్తూ, ఎంపికైన విద్యార్థినీ- విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్వడి లు డా. రవిందర్ రెడ్డి,డా. చంద్ర మౌళి, రాం పుసాద్, ధనుంజయ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రంలో గ్రామసభలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ సభ లో..పిల్లల ఎదుగుదల సమ్, మామ్ సమస్యలు, ప్రీ స్కూల్ యాక్టివిటీస్,అనుబంధ పోషక ఆహారం, AWC లో రికార్డులు, రిజిస్టర్ లు ,మహిళ సంభందిత సమస్యలు, ఎనీమియా సమస్యలు , ఆయుష్, యోగా,సీజనల్ వ్యాధులు, C Section awareness, Menstrual hygiene అంశాల గురించి మాట్లాడటం జరింగింది. తరువాత Early Child hood care & education.. Annual day నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి కరీంనగర్ రూరల్ ఏసీడీపీఓ,అరవింద, icds ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీలత, గ్రామ వి.ఓ అధ్యక్షురాలు మమతా, గ్రామ సెక్రెటరీ,అరుణ్, హెల్త్ సిబ్బంది, ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్ అరుంధతి, విఓఏ స్వరూప పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవానికి - కాంగ్రెస్ పార్టీకి యుద్ధం

**- రాజ్యాంగానికి బిజెపి పార్టీకి యుద్ధం**

**- రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ టిఎవైఎస్, కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన దళిత సంఘాలు అత్యవసర సమా వేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దళిత సంఘాల సీనియర్ నాయ కులు కంసాల శ్రీనివాస్ ను ఆహ్వా నించగా తను హాజరై దళిత సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిం చినారు..తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలను కాంగ్రెస్ పార్టీ విస్మరించి అవమాన పరచినదని తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ పార్లమెంటు స్థానాలలో కనీసం ఒక్క సీటును కూడా మాదిగలకు కేటాయించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారంగా వ్యవహరించిందని చట్ట సభల్లో మాదిగలను అడుగుపెట్టకుండా చేసి నామినేట్ పదవులు ఇస్తానని మాదిగ నాయకులను పిలిచి రేవంత్ రెడ్డి బుజ్జగించినంత మాత్రాన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం పట్ల తప్పకుండా ఈసారి మాదిగలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని... మాదిగలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రాజ్యాంగాన్ని కేవలం అంబేద్కర్ రాయడాన్ని జీర్ణించుకోలేని మనువాదుల బిజెపి పార్టీ నరేంద్ర మోడీ అమిత్ షా లు కలిసి రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి అంబేద్కర్ పేరు కనుమ రుగు చేయాలని చూస్తున్నది. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్పేలా కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ పని చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ధర్పల్లి క్రాంతి,కల్లేపల్లి నవీన్,ఆసంపల్లి వినయ్,ధర్పల్లి అంజి, చిలుముల మహేందర్,నీరుకుల్లా రమేష్, మోదుంపల్లి ఆంజనేయులు,రాగటి రాజు, పవన్, కిన్నెర శ్రావణ్, ఖలీం, కేంసారం తిరుపతి,శ్రావణ్, పులిపాక వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన బూర శివాని ఆరోగ్య సమస్యలతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ. 2,10,000 ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మంజూరు చేయించి తన దాతృత్వాన్ని చాటారు. ఈ సందర్బంగా ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి శివాని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మానవత దృక్పధంతో వెంటనే స్పందించి ఎల్ఓసి కి మంజూరు ఇప్పించిన ఎమ్మెల్సీ బల్మూరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# లంక శేఖర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేసిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 03 కి చెందిన లంక శేఖర్ (52) పై శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీట్ ఓపెన్ చేశామని ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగచేస్తూ ప్రజల శాంతికి భంగం కలిగించడమే కాకుండా, బెదిరింపులకు గురిచేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ప్రతిపాదన మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ అనుమతించగా రౌడీ షీట్ ఓపెన్ చేసి అతని కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇప్పటి వరకు నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం నాణ్యత ప్రమాణాల పై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని రైతులు దానికి అనుకూలంగా 17 శాతం తేమ లోపల ఉండేటట్లు, ధాన్యంలో చెత్త, రాళ్లు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను వినియోగించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని కొనుగోలు చేసిన దాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆయన అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుకు తరలించే వరకు పూర్తి బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి ఎమ్మార్వో యాకన్న, ఆర్ఐ , సి ఎ స్వప్న, సంబంధిత శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా తిరుపతి గౌడ్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా తెలంగాణ ఉద్యమ కారుడు పార్టీ సీనియర్ నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్ ని నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్ తెలిపారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాలతో తిరుపతి గౌడ్ ప్రధాన కార్యదర్శి నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా సీనియర్ నాయకులుగా గుర్తించి మండల స్థాయి పదవిని అప్పగించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో మెడిటెషన్ కార్యక్రమం



**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ నుండలంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రోజున జాతీయ సేవా సమితి,ఈషా ఫౌండేషన్ సంయుక్తంగా మెడిటెషన్" కార్యక్రమం నిర్వహించారని కళాశాలజనరల్ సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డితెలిపారు.ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ నాలెంటరీస్ మధు క్రిష్ణ,శ్రీవిష్ పాల్గొని మెడి టెసన్ ప్రాముఖ్యతను,ఇన్నర్ ఇంజనీరింగ్ గురించిన వివరాలను సవివరంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డా.డి. శ్రీనివాస్ రెడ్డి, సీన్సిపాల్ డా. సి. హెచ్. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ సినే సాయినాథ్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు NSS వాలెంటార్స్ పాల్గొన్నారు.

# కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని కోరుట్ల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు పూజ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శాయశక్తుల్లా కృషి చేయాలని కోరారు. మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం, 500 రుపాయలకే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ నాయకులు ఆడెపు మధు, ఎంఏ.నయీమ్, మ్యాకల నర్సయ్య, గుర్రాల ప్రవీణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు .

# సంత్ కబీర్ నేషనల్ హ్యాండ్ లూమ్ అవార్డు లకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

భారత ప్రభుత్వం, ద్వారా ప్రకటించే సంత్ కబీర్, నేషనల్ హ్యాండ్ లూమ్ అవార్డు 2023 కొరకు, రాష్ట్ర ప్రభుత్వం, చేనేత జౌళి శాఖ ద్వారా శుక్రవారం ఒక ప్రకటన ద్వారా దరఖాస్తులను కోరుతుంది. ఈ సందర్భంను పురస్కరించు కొని చేసేత రంగంలో విశిష్ట ప్రతిభ, డిజైన్ లో నైపుణ్యం కనపరచిన అలాగే చేనేత రంగంలో విశిష్ట సేవచేసిన చేనేత కళాకారులకు ప్రతిష్టాత్మక సంత్ కబీర్ నేషనల్ హ్యాండ్ లూమ్ అవార్డు 2023 ఇవ్వబడుతుందని జిల్లా సహాయ సంచాలకులు వెల్లడించారు. అర్హతలు కలిగిన ఔత్సాహికులు 20 మే 2024 లోపు http://www.handlooms.nic.in లో గల నిర్ణీత B1 & B2 దరఖాస్తు ఫారము నింపి మూడు కాపీల దరఖాస్తు ఫారాలను weavers service centre, Hyderabad కార్యాలయంలో సమర్పించాలని సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ ఎస్. చరణ్ తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సహాయ సంచాలకులు, చేనేత, జాళి శాఖ, పొన్నం కాంప్లెక్స్, మంకమ్మతోట, కరీంనగర్ లోని కార్యాలయం నుండి పొందవచ్చున్నారు.

# అభివృద్ధి చేసే వినోద్ కుమార్ నే గెలిపించండి

**- కాంగ్రెస్ బిజెపికి ఓటు వేస్తే మోరిలో వేసినట్టే**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**సూర్య మల్యాల**



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపికి ఓటు వేస్తే మొరిలో వేసినట్టే అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలోచొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గడపగడపకు తిరుగుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గఅభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు గెలిపించాలని ఓటర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో నూక పల్లి సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయండి

## - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారిరాములు కార్మిక వర్గానికి పిలుపు

**సూర్య- కోరుట్ల**



138 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మిక వర్గ శ్రేణులు జిల్లాలో కార్మిక అడ్డాల వద్ద ఘనంగా అరుణ పతాకం ఎగురవేసి ఉత్సవాలు జరపాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారిరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కొరట్ల డివిజన్ కేంద్రంలో కార్మికులతో మేడే ఉత్సవ గోడ పత్రికలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ (AITUC) 1920లో పురుడు పోసుకోని కార్మిక చట్టాల కోసం నిరంతరం పోరాటం చేసిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు. ఆఫలితమే 8 గంటల పని దినమైనదని అన్నారు. బ్రిటిష్ పరిపాలన నుండి దేశ స్వతంత్రం కోసం పోరాడిందన్నారు. త్యాగాలు చేసి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించిన బిజెపి ప్రభుత్వ ను గద్దె దింపాలన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికలలో కార్మిక సంఘాలు ప్రజలను చైతన్యపరిచి ఇండియా కూటమిని గెలిపించాలని అన్నారు .అనేకసార్లు దేశవ్యాప్త సమ్మెలు చేసిన కార్మిక వర్గానికి మేలు జరిగింది లేదని ప్రధాన కార్మిక చట్టాలను పునరుద్దించాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కనీస వేతన చట్టాలు అమలు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ ,బీమా పెన్షన్ సౌకర్యంతో పాటు పేదలకు అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో హమాలీ మున్సిపల్ బీడీ వర్కర్స్ ,వంశీ, చాంద్ పాషా, గంగారం, రవి , శ్రీనివాస్ , సాయిలు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ నాయకుల రాజీనామా

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో బహుజన సమాజ్ పార్టీకి కీలక నేతలు రాజీనామా చేయడం చర్చానీయాంశంగా మారింది. బహుజన సమాజ్ పార్టీకి ముఖ్యనేతలు మద్దెల నారాయణ, దేవ్ సింగ్ రాథోడ్ లు రాజీనామా సమర్పించారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యకులు మంద ప్రభాకర్ కు రాజీనామా లేఖలను శుక్రవారం పంపించినట్లు జగిత్యాల జిల్లా బీఎస్పీ ఇంచార్జి మద్దెల నారాయణ తెలిపారు.అనివార్య కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. మద్దెల నారాయణ జగిత్యాల జిల్లాలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి పాటుపడడమే కాకుండా జిల్లాలోని జగిత్యాల ,కోరుట్ల, ధర్మపురి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేశారు. ఆయన నిస్వార్థంగా ప్రజాసేవా చేయాలనే లక్ష్యంతో మండల విద్యాధికారిగా పదవీ విరమణ చేసిన తర్వాత బిఎస్పీలో చేరి జిల్లాలో అన్ని తానై వ్యవహరించి పనిచేశారు. ఎంపీ ఎన్నికల సమయంలో రాజీనామా చేసిన నేతలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## సహకార సంఘం అధ్యక్షునిగా తిరుపతి రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**



విశాల సహకార సంఘం అధ్యక్షునిగా కోమిరెడ్డీ తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణంలోని సహకార సంఘం భవనంలో డీ సీ ఓ. సత్యానా రయణ ఆద్వర్యంలో ఎన్నిక నిర్వహించగా పది మంది డైరెక్టర్ లు హాజర య్యారు. ఇందులో తొమ్మిది మంది తిరుపతి రెడ్డి కి మద్దతు తెలుపగా తిరు పతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డీ సీ ఓ. సత్యానారయణ ప్రకటించారు. నూతన అధ్యక్షున్ని డైరెక్టర్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సులుకంటి సంజీవరెడ్డి ,డైరెక్టర్స్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, గాజా రాజారెడ్డి, చర్లపల్లి హన్మాండ్లు గౌడ్, శ్రీనివాస్, రాములు, ప్రమీల, సరోజా, గోరువంతుల మారుతి తదితరులు పాల్గొన్నారు

## హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ

**సూర్య మేడిపల్లి/బీమారం**



మండల కేంద్రములోని బీమారంలో శుక్రవారం రోజు ప్రాథమిక హెల్త్ సెంటర్ పల్లె దవాఖానాను డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీ పీ,షుగర్,టీ బీ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ ఎండాకాలం వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,హెల్త్ సెంటర్ కు వచ్చిన ప్రతి పెసెంట్ కు ఓ అర్ ఏస్ అందించాలని తెలిపారు.అనంతరం రికార్డు లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం సుశీల, ఆశా వర్కర్ సంధ్య పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి కరెంటు షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడిమడుగు గ్రా మానికి చెందిన గౌడశెట్టి సాయిలు (48) అనే వ్యక్తి పశువుల కాపరిగా పనిచేస్తుంటాడు, గురువారం గ్రామ శివారులోని వాగులో చేప లు పట్టేందుకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు.
చెరువులో చేపలు పడుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందనందినట్లు సమాచారం. మృతునికి ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## గురుకుల సీట్లు సాధించిన విజ్ డమ్ విద్యార్థులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో నాలుగవ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థిని విద్యార్థులకు ఇటీవల జరిగిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరచి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం



**సూర్య మెట్‌పల్లి**

కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్య ర్థి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డినీ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించా లని. కాంగ్రెస్ పార్టీ తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. శుక్రవారం జీవన్ రెడ్డి కి మద్దతుగా పట్టణంలోని పద్మ నగర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగ గంగాధర్, చందు, లక్ష్మి, అజ్మీరా తదితరులు పాల్గొన్నారు.

## మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం నరసింహుల పల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచందర్ రావు,మాజీ ఎంపీపీ కోలుముల రమణ,ఎంపీటీసీ సృజన సుశీల్,రైతు నాయకులు మెరుగు రాజేశం, ఆడెపు రవి యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్, నాయకులు మిట్టపల్లి గంగన్న, రవిగౌడ్, సుధాకర్, మ్యాడ మల్లేష్ శీలం లింగన్న నాయకులు,రజక సంఘం సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ చలివేంద్రాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య- కోరుట్ల**



షేకు హుస్సేన్ అండ్ బ్రదర్స్ గ్యాస్ వెల్డింగ్ వారి సౌజన్యంతో ఎంఎ రహీం ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం మొబైల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం , కార్యదర్శి మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, ముబిన్, చిట్యాల లక్ష్మీనారాయణ, చిలువేరి విజయ్ ,తక్కూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజెషన్ పూర్తి

**సూర్య జగిత్యాల**



లోకసభ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాన్డమైజేషన్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ పర్సనల్ ల రెండవ ర్యానడమైజేషన్ నిర్వహించినారు. జిల్లా పరిధిలోని 930 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ పర్సనల్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు డి.ఎం. నింజె, అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, సంభందిత తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**సూర్య మేడిపల్లి/బీమారం**



మండలంలోని కొండాపూర్, కాచారం, కమ్మరిపేట్ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజు మండల ప్రత్యేక అధికారి అడిషనల్ డీఅర్‌డీఓ మదన్ మోహన్ సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వాహకులతో మదన్మోహన్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం అశోక్,సీ సీ ఎస్ రాజు,వి ఓ ఏ లు పాల్గొన్నారు.

## అధికారుల తీరుతో రైతులకు తిప్పలు

### - కొడిమ్యాల సెంటర్ లో రైతుల నిరశన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో వడ్లు కొనడం లేదని రైతులు నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అధికారుల తీరుతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. తాలు తప్ప ఉంటే వడ్లు కొనుగోలు చేయమని, తేమ శాతం వచ్చినా కూడా 20 రోజుల నుండి వడ్లు కొనకుండా సతాయిస్తున్నారని శుక్రవారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని మంచినీటి సౌకర్యం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని శుక్రవారం నిరశన తెలిపారు. సెంటర్లో ఉన్న బోరు మోటర్ కాలిపోతే రైతుల నుండి పైసలు వసూలు చేసి రిపేరు చేయించారని వాపోయారు. కనీసం సెంటర్ ప్రారంభ సమయంలో క్లీనింగ్ కూడా చేయలేదని రైతులే సొంత ఖర్చులతో శుభ్రపరచుకున్నారని తెలిపారు. క్వింటాలుకు మూడు కిలోల మేర కటింగ్ పెడుతున్నారని రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి, గంగారావులు సెంటర్ కు చేరుకొని రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి వడ్లు కొనుగోలు చేయాలని అధికారులను కోరారు .

# కాంగ్రెస్ కు మద్దతుగా సిపిఐ పార్టీ

**- కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి......**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతుగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని సిపిఐ జాతీయ కార్య వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని రుచి గ్రాండ్ హొటల్ లో పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెద్దపెల్లి నియోజకవర్గ పార్లమెంటరీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నియంతత్వ పోకడలతో పదేళ్లు పరిపాలించి దేశాన్ని భ్రష్టు పట్టించిందని, కార్పొరేట్ సంస్థల చేతిలో మోదీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, రాజస్థాన్ ఎన్నికల సభలో మోదీ వాడిన భాషతో దేశం అల్లకల్లోలం అవుతుందని, కాబట్టి రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం ఓటు ద్వారా చెప్పి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన



అందరిపై ఉందని అన్నారు. అనంతరం చెన్నూరు శాసనసభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు , సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్, సిపిఐ జిల్లా కరీంనగర్ కార్యదర్శి వెంకట స్వామి లతో కాంగ్రెస్ పార్టీ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుం దని, కాకా వారసుడిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకే తమ మద్దతు అని తెలిపారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లు మాట్లా డుతూ కాకా హయాంలో పెద్ద పెల్లికి నల్ల బంగా రం అయినా సింగరేణి సంస్థకు 400 కోట్లు కేటా యించి సింగరేణి బొగ్గు గనులను, కార్మికులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈరోజు దళితుల అభ్యున్నతికి, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకునేది కాకా కుటుంబం మాత్రమేనని, ఎవరి అన్ని ఆరోపాలు చేసిన తాము ప్రజల కోసమే పాటు పడతామని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశ అభ్యున్నతి జరిగిందని, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని ఓడించిన విధంగానే బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి వెలివే యాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కరమైన శంకర్, కరీం నగర్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలో మాట్లా డుతూ దేశంలో ఓవైపు ధరలు, మరోవైపు నిరుద్యోగం తాండవం చేస్తుందని, నిరుద్యోగ సమస్య పోవాలంటే కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీర్వాదముతో ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శు క్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో జీవ పంచాయతన శ్రీ అభయాం జనేయ స్వామి నవగ్రహ దేవతా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఆయురారో గ్యాలు, సుఖ సంతోషాలతో, పాడిపంటలు



సమృద్ధిగా పండే విధంగా దేవతల ఆశీర్వాదం ఉండాలని కోరారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఆలయ నిర్మాణం చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వేద బ్రాహ్మ ణులు నిట్టూరి అంబరీష్ శర్మ ఎమ్మెల్యే విజయ రమణారావుకు పూర్ణకుం భముతో స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఎమ్మెల్యే విజయ రమణా రావు తో పాటు నాయకులందరినీ ఘనంగా సన్మానించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ నాయకులు చేతి ధర్మయ్య ఎండి మునీర్ గాజన వేన సదయ్య, అల్లం దేవేందర్, మాదాసి సతీష్, బాలే సమ్మయ్య, బంగారు రమేష్, రావి సదానందం, సబ్బని రాజమల్లు, శివరామకృష్ణ, సురేష్, ఎల్లేష్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి సేవలు స్ఫూర్తిదాయకం

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జిగా అర్జున్ సేవలు అభినందనీయమని పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్ అన్నారు. పెద్దపల్లిలో సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన అర్జున్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఘనంగా సత్కరించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవీకాలంలో న్యాయమూర్తిగా అర్జున్ గొప్పగా పనిచేశారని, రాజ్యాంగ పరిరక్షణలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. పలువురు న్యాయవాదులు జడ్జిని సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమాదేవి, బాబ్జీ, వాసు, బర్ల రమేష్, పుట్ట రవి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు ఆటో జె ఏ సి వినతి పత్రం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఆటో యూనియన్స్ రాష్ట్ర జె ఏ సి కమిటి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఆటో సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగినది. 8000 వేల రూపా యల ఇన్సూరెన్స్ ను 1000 రూపాయలకు తగ్గించాలి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేయాలి. ప్రభుత్వం సంవత్సరానికి ఇచ్చే 12 వేల రూపాయలను నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు,మాతంగి శివరాజ్,కాంపెల్లి శ్రీనివాస్,కాజీపేట రాజయ్య,మట్ట నరసయ్య,అంబాల శంకర్,అల్లంకి శంకర్,సదానందం,శ్రీనివాస్, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## నేత కార్మికులవి ఆత్మహత్యలు కావు ప్రభుత్వ హత్యలే



**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేత కార్మికులపై కక్షగట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం నేత కార్మికులను ఆదుకోవడం కోసం తీసుకువచ్చిన బతుకమ్మ చీరల తయారీ పథకాన్ని కొనసాగించకుండా ఉదేశపూర్వకంగా రద్దు చేసిందని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ ఆరోపించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి సిరిసిల్లలో నేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల్లో సిరిసిల్లను ఎంతో ముందుకు తీసుకు వెళ్లే విధంగా నేత కార్మికుల స్థితిగతులు మార్చడానికి కేటీఆర్ అహర్నిశలు శ్రమించి ప్రభుత్వపరంగా నేత కార్మికులకు ఆర్వీఎం క్లాత్, బతుకమ్మ చీరలు,రంజాన్, క్రిస్మస్ ఆర్డర్లు,వర్కర్ టు ఓనర్ అనే స్కీం,ఆసరా పింఛన్ల త్రిఫ్ట్ పథకం,నేతన్న బీమా అనే సంక్షేమ పథకాలను నేత కార్మికుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో పద్మశాలి సామాజిక వర్గం కేటీఆర్ కు మద్దతుగా ఉన్నందుకు కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఆత్మగౌరవంతో బతికిన నేతన్నలు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి సిరిసిల్లకు వెంటనే వస్త్ర ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు మానాల అరుణ్,పట్టణ ఇంచార్జ్ ఎస్కే బాబా,జిందం రాహుల్,కనుకుంట్ల వెంకటరమణ పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణ మందు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



లైన్స్ క్లబ్ ఆఫ్-కమాన్పూర్ సదా శయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ దెబ్బ నివారణకు ఉచిత హోమి యో మందు పంపిణీ చేశారు. కమాన్పూర్ లో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణకు హోమియో మందు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ హోమియో మందును గోదావరిఖని లోని రమేష్ బాబు హోమియో డాక్టర్ సౌజన్యంతో అందించడం జరుగుతుంది. వడ దెబ్బ తగలకుండా నివారణ లాగా ఇప్పుడు ఒకసారి వేసుకున్నట్లయితే నెల రోజుల వరకు రక్షింపబడతారు. వడదెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్ పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, వార్డ్ మెంబర్ గసికంటి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌళిక సదుపాయాల కల్పించాలి

**- పెద్దపల్లి పార్లమెంటు సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌల భ్యం నిమిత్తం అవసరమైన మౌళిక సదుపా యాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి పట్టణం, రాఘవపూర్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సదుపాయాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్ , వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల క్యూ లైన్ వద్ద కూడా టెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, ఓటర్ క్యూ లైన్లలో కూడా త్రాగునీరు అందుబాటులో ఉండాలని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్, కరెంట్, త్రాగునీరు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డల పెళ్లికి సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబా నికి చెందిన కంది సారయ్య-నాగ మణి కూతురు హర్షిత వివాహం మరియు ఇరుగురాళ్ల రాజేశ్వర్-శంకర్ కూతురు లక్ష్మి వివాహం వేర్వేరుగా జరుగుతుండగా వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొలుమూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి లైన్స్ క్లబ్ మెంబర్ తో మాట్లాడి వారి సహకారంతో ఇద్దరికీ రూ. 5500 మరియు పట్టుచీర వేరువేరుగా అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడు సహాయం చేయడంలో ముందుంటుందని తెలుపుతూ దాతలు స్పందించినట్లయితే మరింత మందికి సహాయం చేసేలా చర్యలు తీసుకుం టామని తెలుపుతూ దాతలు ఎవరైనా ఉన్నట్లయితే లైన్స్ క్లబ్ ని సంప్రదిం చాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అలాగే విషయం చెప్పగానే ఆడబిడ్డల పెండ్లికి సాయం చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ రెండు పట్టు చీరలు మరియు గంట వెంకటరమణారెడ్డి రూ. 2000, రమ్య శ్రీధర్ రెడ్డి రూ. 2000 , మొలుమూరి శ్రీనివాస్ రూ. 1000,పున్నం మధుకర్ రెడ్డి రూ. 1000, అబ్బు కేశవరెడ్డి రూ. 1000, సురేష్ బాబు రూ. 1000, సత్య రెడ్డి రూ. 1000, దొడ్ల శ్రీనివాస్ రూ. 1000, కాటం సత్యం రూ. 500, సత్యనారాయణ టీచర్ రూ. 500 లకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,దొడ్ల శ్రీనివాస్,తీగల శ్రీధర్, దొంతుల సురేష్,కంది సతీష్, కంది రమేష్, దొడ్డిపాటి సారయ్య,ఇరుగురాల సంతోష్ లు పాల్గొన్నారు.

# ఎంపీగా అవకాశం ఇవ్వండి.... అభివృద్ధి చేస్తా...

## - కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు

**సూర్య చిగురు మామిడి....**

చిగురు మామిడి మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్య ప్రజల నడ్డి విరిచే బిజెపి ప్రభుత్వం మారాల అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజల సొమ్మును అంబానీ ఆదానీలకు మోడీ అంట కట్టాడని మత రాజకీయాలు చేస్తూ దేశంలో కల్లోలాలు సృష్టిస్తున్న బిజెపిని గద్దె దించుతామని అన్నారు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి చూపిద్దాం. దమ్ముంటే లెక్కలు తీసుకొని రావాలని ఎంపీలుగా మీరు అభివృద్ధి చేశారా లేక నేను చేశానో చూద్దాం. బండి సంజయ్, వినోద్ కుమార్ లకు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,జడ్పీటిసి సభ్యుడు గీకురు రవీందర్,నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, కిసాన్ సెల్



మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, నాయకులు మాచమల్ల రమణయ్య,ఎనగందుల లక్ష్మణ్, దొబ్బల బిక్షపతి,గుంటి ఎల్లయ్య, ఖాతా తిరుపతి, మాచమల్ల కిషోర్, వంగ కనకయ్య, కార్యకర్తలు నాయకులు పలు గ్రామాల అధ్యక్షులు పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన నగదులో 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 19 లక్షల 78 వేల 130 రూపాయల్లో, 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 19 లక్షల 78 వేల 130 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి,7 లక్షల 45 వేల 500 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 12 లక్షల 32 వేల 630 రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పదిహేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 86 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## డాక్టరేట్ పొందిన అధ్యాపకునికి సన్మానం



**సూర్య మెట్‌పల్లి**

జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో అధ్యాపకుడి గా పని చేసి న ఎమ్. రాజశేఖర్. పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొంది న సందర్భంగా జ్ఞానో దయ కళాశాలలో కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బండారి కమలాకర్, బత్తిని మహేందర్, ప్రిన్సిపాల్ కేవి. సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ఔదార్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల వచర్ల గ్రామంలోని కృష్ణవేణి పాఠశాల విద్యా ర్థుల ఔదార్యాన్ని చాటుకు న్నారు. కృష్ణవేణి టాలెం ట్ స్కూల్ లో 3వ తరగతి





చదువుతున్న విద్యార్థిని సహస్ర , 1వ తరగతి చదువుతున్న విద్యార్థి రియాన్ష్ వారి తండ్రి అయిన కన్నాల రమేష్ పాంక్రియాటిస్ బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 14వ తేదీన సాక్షి దినపత్రిక లో "ఆదుకోండి" కథనం కి స్పందిస్తూ కృష్ణవేణి విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు మేనేజ్మెంట్ తరపున సేకరించిన రూ.15,000/- లను కన్నాల.రమేష్ సోదరుడు అయిన కన్నాల సంపత్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ప్రాజెక్టును సందర్శించిన సిఅండ్ఎండి వరుణ్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వరుణ్ రెడ్డి శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టుకు చేరుకున్న వరుణ్ రెడ్డికి ఇక్కడి ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇక్కడి 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను సందర్శించి, ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ, పనితీరు వివరాలను వరుణ్ రెడ్డి కి ఎన్టీపీసీ అధికారులు వివరించారు. అనంతరం పడవ ద్వారా తేలియాడే సోలార్ ప్లాంట్ సైట్‌ను కూడా సందర్శించిన వరుణ్ రెడ్డి ఎన్టీపీసీ అధికారులను ప్రశంసించారు. తదుపరి తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, ఓఅండ్ఎం బృందంతో మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ, ప్లాంట్ యొక్క ముఖ్య లక్షణాలపై సంక్షిప్తంగా వరుణ్ రెడ్డికి అధికారులు వివరించారు. తరువాత యూనిట్-1 బాయిలర్ యొక్క వివిధ ఏరియాలు, స్థానాలను టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఅండ్ఎండి సందర్శించారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

### - పెద్దపల్లి పార్లమెంటు సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌలభ్యం నిమిత్తం అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి పట్టణం, రాఘవపూర్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సదుపాయాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్ , వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల క్యూ లైన్ వద్ద కూడా టెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, ఓటర్ క్యూ లైన్లలో కూడా త్రాగునీరు అందుబాటులో ఉండాలని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్, కరెంట్, త్రాగునీరు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 138 వ మేడేను సింగరేణి కార్మిక వర్గం విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిర్వహించే 138 వ మేడేను సింగరేణి కార్మిక వర్గం విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో మే-డే పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ ప్రైవేటు సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేస్తూ కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలు తీసుకువచ్చి శ్రమదోపిడి కి కార్మికులను గురి చేస్తున్నారన్నారు. గత 16 సంవత్సరాలుగా కార్మిక వర్గానికి వేతనాలు పెంచకపోగా మార్కెట్ లో కార్మిక కుటుంబాలు కొనే పరిస్థితి లేనట్టుగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం జరుగుతుందని అన్నారు. కాబట్టి కార్మిక వర్గం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులు ఎన్.సత్తి, సమ్మయ్య, గట్టు మురళి, దుర్గయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-3 ప్రాజెక్ట్ లోని క్యాంటీన్ లో భోజన వసతి ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో కార్మికుల కొరకు భోజన వసతి ప్రారంభించడం జరిగిం దని ఐఎన్టీయూసీ యూనియన్ ఆర్జీ-2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారా యణ రెడ్డి తెలిపారు. ఐఎన్టీయూసీ యూని యన్ జనరల్ సెక్రటరీ, వేజ్ బోర్డు మెంబర్ జనక్ ప్రసాద్ అభ్యర్థన మేరకు సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పులిహోర తో పాటు సోమవారం నుంచి పూర్తిస్థాయి భోజన సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూఓ సురేందర్, ఆర్జీ-2 కేంద్ర కమిటీ నాయకులు ఎట్టెం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె దగ్ధం

### -20వేల నగదు తో పాటు నిత్యావసర వస్తువులు దగ్ధం.





**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన అగ్నిప్రమాదం లో పూరిగుడిసె దగ్ధమైంది. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ లోని బాపూజీ నగర్ పరిధిలో గల కామెర లక్ష్మయ్య కు చెందిన పూరిగుడిసె శుక్రవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైనట్లు తెలుస్తుంది. నిరుపేద అయిన లక్ష్మయ్య ఇంట్లో ఒకేసారి మంటలు లేవడంతో లక్ష్మయ్య అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి అందులో ఉన్న 20వేల నగదుతో పాటు నిత్యావసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాగా సంఘటన స్థలానికి తహసీల్దార్ ఆరిపోద్ది న్ చేరుకొని పరిస్థితిని పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి నుండి ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పారు. మండల గిరిదావరి సముధాని పంచనామా చేసి తాసిల్దార్ కు సమర్పించారు. నిరుపేద అయిన కామెర లక్ష్మయ్య ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## వడదెబ్బతో హమాలి కూలి మృతి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలంలోని అచ్చన్నపేట గ్రామంలో శుక్రవారం వడ దెబ్బతో హమాలీ కూలీ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ రూరల్ మండలంలోని అచ్చన్నపేట గ్రామ పంచాయతీలోని ప్రాథమిక సహకార సంఘం అధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో శంకర్ (34)రక్తం గ్రక్కి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. స్థానికులు ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 27 ఏప్రిల్ 2024




## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్ లు అమర్చితే చర్యలు తప్పవు

**- త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్, డబుల్ సైలెన్సర్ల పై పోలీసుల స్పెషల్ డ్రైవ్ -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్,నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్ లు,అధిక శబ్దాలు వచ్చేలా వాహనాలకు సైలెన్సర్లు అమర్చి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహత్యం హెచ్చరించారు. జిల్లాలో ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూ నిబంధ నలకు విరుద్ధంగా ఉన్న వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత నెల రోజుల పరిధిలో జిల్లాలో నిబంధనలకు విరుద్ధం గా వాహనాలకు సైరన్లు బిగించిన 5 వాహనలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. త్రిబుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన 159 మందికి జరిమానా విధించి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై 23 కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలకు డబుల్ సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుశ్యానికి కారణం అవుతున్న 27 వాహనాలను సీజ్ చేసి జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతా నియమాలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాధాలకి కారణం అవుతున్నారన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పట్టుబడిన వారి తల్లిదండ్రులు, వాహనాల



యజమానుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుదని హెచ్చరించారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన 05 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సైలెన్సర్ లను తీసివేసి శబ్ద కాలుష్యం చేసే వాహనాలపై ,అధిక వేగంతో త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటుగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు.

**-సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని 14 సంవత్సరాలు పైబడిన**

**- ఆసక్తి గల బాల బాలికల నుండి దరఖాస్తుల ఆహ్వానం.**

**-సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల మరియు ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వేసవి ఉచిత శిక్షణా శిబిరాలకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని ఆసక్తి కలిగిన 14 సంవత్సరాలు పైబడిన బాల,బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్, ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు ఆయా క్రీడలలో నిపుణులైన కోచ్ ల చేత మే మే నెల ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు 30 రోజులపాటు ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. సిరిసిల్ల టౌన్ , ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు వివిధ క్రీడలపై శిక్షణా ఇవ్వడం జరుగుతుందని, శిక్షణకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు కలిగించడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పీ వెల్లడించారు. ఈ అవకాశాన్ని 14 సంవత్సరాలు పై బడిన బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పీ కోరారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను పరిశీలించిన అధికారులు


**సూర్య బోయిన్పల్లి**



బోయినపల్లి మండలం తడగొండ కోరం మర్లపేట గ్రామాలలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద చేపడుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను శుక్రవారం పరిశీలించిన ఈ ఈ, డి ఈ,. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, కార్యదర్శి మల్లేశం తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ కు చెందిన షేక్ ఉస్మాన్-కుద్సి బేగంల కూతురు రషీదా వివాహం సందర్భంగా శుక్రవారం రోజున 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యంను అందించి నూతన వధువును ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, బొల్లి అంబదాస్,కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం,ఎర్రం మల్లయ్య,లింగంపెల్లి దేవయ్య,గోక లక్ష్మి రాజాం,నంగునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదికి ఆహ్వాన పత్రిక అందజేత

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగ మహెూత్స వానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆహ్వానిస్తూ గౌడ సంఘం సభ్యులు ఆహ్వానపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్,గౌడ సంఘ అధ్యక్షులు మంద నారాయణ గౌడ్, సంఘం నాయకులు పొన్నం ధర్మయ్య, మంద దుర్గయ్య,సత్యం,చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## నృత్య అధ్యాపకులకు ఆత్మీయ సన్మానానికి ఏర్పాట్లు పూర్తి

**- వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు : యెల్ల పోశెట్టి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ ఆలయ వీధిలోని వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ,జిల్లా సాంస్కృతిక సమాఖ్య అధ్వర్యంలో ఈనెల 28 ఆదివారం రోజున ప్రపంచ నృత్య కళాదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కళా రూపాలలో విశేష ప్రతిభ కనబరిచిన నృత్య అధ్యాపకులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పవర్లూమ్ కార్మికులను ఆదుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని బీఎస్పీ టౌన్ అధ్యక్షులు అరుకాల రమేష్ కోరారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి,కార్మికులు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అదేవిధంగా పవర్లూమ్ కార్మికులకు శాశ్వత ఉపాధి లభించేటట్లుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉపాధ్యక్షులు గుంటుక రమేష్,ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,కోశాధికారి గడ్డం కమలాకర్,సలహాదారు వెంగళ ఆంజనేయులు,గాలి శ్రీనివాస్,ఆడెపు వెంకటేశం,ఆకుబత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేతన్నల చావులు బిఆర్ఎస్,బిజెపిల హత్యలే

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రతిపక్ష పార్టీల నేతలు నేత కార్మికుల ఆత్మహత్యలపై రాజకీయాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేనేత అధ్యక్షుడు గోనే ఎల్లప్ప అన్నారు. ఈరోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ నిన్నటి రోజు ఎమ్మెల్యే కేటీఆర్,బిజెపి నాయకురాలు రానీ రుద్రమరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వంపై నెట్టడం రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వం కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించలేక పోయిందని బతుకమ్మ చీరల పేరిట కేవలం నాలుగు నెలలు మాత్రమే ఉపాధి కల్పించి మిగతా నెలలన్నీ ఉపాసం ఉంచారని అన్నారు.కేంద్రం నుండి సిరిసిల్లకు ఒక్క రూపాయి కూడా తీసుకురాని బండి సంజయ్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై అవాకులు చేవకులు పేల్చడం ఏమైనా చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత అన్నారు. ఇంకొకసారి ఇటువంటి చర్యలు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో గోలి వెంకటరమణ,వెలుముల తిరుపతి,కాముని నలిని కాంత్,కోడం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాలను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రానున్న పార్లమెంట్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించు కుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈరోజు సిపిఐ ఆఫీసులో సిరిసిల్ల నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పంతం రవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా నాయకులు అజ్జు వేణు,సోమ నాగరాజు,కొంక విజయ్ సదానం దం హాజరయ్యారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు కు మద్దతు ఇవ్వాలని రాజేందర్ రావు గెలుపులో సిపిఐ ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు.లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశంలో కార్మిక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు.మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉన్నదని తద్వారా కార్మికులు బీసీ,ఎస్సీ, ఎస్టీలు తమకు రావాల్సిన హక్కుల్ని కోల్పోతారని అన్నారు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో రగ్గులు గొడుగులు పంపిణీ

**- నగుబోతు జ్యోతి-రవీందర్ దంపతుల సౌజన్యం తో....**

**సూర్య, వేములవాడ**





రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన “మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్” సభ్యులు, నగబోతు జ్యోతి-రవీందర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని,వారి సౌజన్యం తో ట్రస్ట్ అధ్వర్యంలో పేదలకు,అన్నార్థులకు, యాచకులకు రూ.10 వేలు విలువచేసే 100 రగ్గులు, మరో రూ. 10 వేల విలువచేసే గొడుగులు మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ నగుబోతు జ్యోతి-రవీందర్ దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు రగ్గులు గొడుగులు పంపిణీ చేయడానికి సహకారం అందించిన దంపతులకు ట్రస్ట్ తరపున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మీ జంట నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలనిఆకాంక్షించి, మీ సంకల్పం గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు,పొలాస రాజేందర్,పసూల శ్రీనివాస్, గంప మహేష్,ఈశ్వరగారి అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి

## - రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి, శ్రీరాంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు



నిర్వహించామని, రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల, చెత్త, తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాన్ని పరిశీలించి హమాలీలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, తాహసిల్దార్ జాహీద్ పాషా, ఏపిఎం కనుకయ్య, ఆర్ఐ ఉదయశ్రీ, సీసీ శారద, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గుంత తీశారు..పూడ్చడం మరిచారు..

## - మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం...

**సూర్య, మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బావాడ మార్కెట్ వెళ్లే దారి బచ్ పన్ స్కూల్ ముందు మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలో భాగంగా మరమత్తుల కోసం తీసిన గుంత ప్రాణాంతకంగా మారింది. దీంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆ దారి వెంట వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ గుంతను మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గత రెండు మాసాల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ అతికించడం కోసం తీసిన గొయ్యిని ఇప్పటికీ పూడ్చడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ,స్థానిక మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళలో ప్రమాదాలు జరిగి గాయాలైనా అధికారులకు ఏమాత్రం చలనం లేదని. మిషన్ భగీరథ పైప్ లైన్ సరిచేసేందుకు గొయ్యి తీసి రెండు నెలలు గడుస్తున్నా పూడ్చడం లేదని. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు లో తీయడం వల్ల ప్రమాద గుంతగా మారిందని. వెంటనే సరి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.డివిజన్ కేంద్రంలో మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం

## - పీడీ యాక్ట్ అమలుకు జాబితా సిద్ధం..! -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. గతంలో నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, అలవాటుగా నేరాలు చేసేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా, నకిలీ విత్తనాల అక్రమ రవాణా, పేకాట, కోడి పందాలు ఆడేవారిపై, గుడుంబా తయారీ, అక్రమ రవాణా, ఇల్లీగల్ ఫైనాన్స్, అనుమతి లేని చిట్ ఫండ్స్, భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, అనుమతి లేని లే అవుట్ వెంచర్స్ నిర్మాణం తో పాటు ఇతరత్రా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి జాబితాను ఇప్పటికే సిద్ధం



చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎవరైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, ప్రజలకు నష్టం జరిగే పనులు చేసే వారికి చట్ట పరిధిలో శిక్ష తప్పదని సీపీ శ్రీనివాసులు హెచ్చరించారు. పిడి యాక్ట్ అమలుకు కమిషనరేట్ పరిధిలో కొంతమంది వ్యక్తుల పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేయడం జరిగిందని, ఇప్పటికైనా వారి తీరు మారకపోతే కటకటాల పాలు తప్పదని ఆయన మరో మారు హెచ్చరించారు.

# పోలీస్ కస్టడీకి భూకబ్జా నిందితులు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు అరెస్ట్ అయి జైలులో ఉన్న నిందితులిద్దరైన మూల తిరుమల రెడ్డి , లంక శేఖర్ లను కోర్ట్ ద్వారా 24 గంటల పోలీస్ కస్టడీకి తీసుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారు.నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు గాను బాధితుడు కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య (54), తండ్రి బక్కయ్య, పవర్ లూమ్ నందు కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని A1,A2 గా ఉన్న కరీంనగర్ తీగలగుట్టపల్లి కి చెందిన మూల తిరుమలరెడ్డి (53), కరీంనగర్ విద్యారణ్యపురి కాలనీ రోడ్ నం . 03 కి చెందిన లంక శేఖర్(52) లను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే కేసుకు సంబందించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను నిందితులిద్దరని కోర్టు అనుమతి ద్వారా పోలీస్ కస్టడీకి తీసుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ శుక్రవారంనాడు వారి ఇళ్లల్లో సోదాలు జరిపి కేసుకు సంబందించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారు.



# గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయండి

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పార్టీలోని ప్రతి ఒక్కరూ రెట్టింపు ప్రోత్సాహంతో పనిచేయాల్సిన అవసరం ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని అయాన్స్ బ్యాంకెట్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో చీఫ్ కన్వీనర్లు, ప్రత్యేక ఆహ్వానితులు, జోనల్ కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కన్వీనర్ల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మే 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం ఏ విధంగానైతే నిద్రాహారాలు మాని కష్టపడ్డారు అంతకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కన్వీనర్లకు సంబంధించిన వ్యక్తులు అప్రమత్తంగా ఉంటూ వంశీకృష్ణ గెలుపులో భాగస్వాములు కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుపరిచే ఐదు న్యాయాలైన రైతు, మహిళా, కార్మిక, యువ, సమ న్యాయాలను ప్రజలకు అర్థం అయ్యే రీతిలో వివరించాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి ప్రజలకు ప్రజాస్వామ్య పాలన అదేవిధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. అనంతరం కార్పోరేషన్ సోషల్ మీడియా డివిజన్ కోఆర్డినేటర్లు, కన్వీనర్ల ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శాలువాలతో సన్మానించారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో డైనమిక్ తనిఖీలు

## - రూ.50 వేలు కంటే ఎక్కువ నగదు తీసుకెళ్ళే వారు సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య, వేములవాడ**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నాకబందిలో భాగంగా ఏర్పాటు చేసిన వాహన తనిఖీల్లో జిల్లా ఎస్పీ



అఖిల్ మహాజన్ పాల్గొని సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ చేపట్టి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేపట్టాలని సిబ్బందికి అధికారులకి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు, మాధకద్రవ్యాలు, ప్రలోభపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిలా సరిహద్దుల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో డైనమిక్ తనిఖీలు,నాకాబందీ ఏర్పాటు చేసి వాహానాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతం దన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి సరైన ధ్రువ పత్రలు చూపించగా గ్రీవెన్స్ కమిటీకి రెండు రోజుల్లో రిలీజ్ చేయడం జరుగు తుందన్నారు. రూ.50 వేలు కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్ళేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ని డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్డీవో రాజేశ్వర్,తహశీల్దార్ మహేష్ తో కలసి పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎస్పీ వెంట వేములవాడ డిఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఎస్సై అంజయ్య, గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై దిలీప్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ లో పోలీసుల విస్తృత తనిఖీలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



లోకసభ ఎన్నికలు సమీస్తున్నందున పోలీసులు మరింత పటిష్ట చర్యలు చేపడుతున్నారు. అక్రమంగా డబ్బు, మద్యం , గంజాయి, ఇతర పంపిణీ వస్తువుల రవాణా అడ్డుకునేందుకు కరీంనగర్ లోని బస్ స్టాండ్ , రైల్వే స్టేషన్, వాహన తనిఖీలు ఇతర రద్దీ ప్రదేశాల్లో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడి పట్టుబడ్డ వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు.

# పోత్తు ధర్మం అంటే ఇదేనా మంత్రి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిగురుమామిడి మాజీ జెడ్పిటిసి అందే స్వామి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతున్న మాటలకు అనుసరిస్తున్న విధానానికి సంబంధం ఉంటలేదని, హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి అన్నారు. దేశవ్యాప్తంగా కూటమిలో భాగంగా సిపిఐ పార్టీతో పొత్తు పెట్టుకున్నా విషయం దేశ ప్రజలందరికీ తెలిసినప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గం వచ్చేసరికి సిపిఐ పార్టీ ఓట్లు వేసుకోవడం మాత్రం వినియోగించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నేటికీ నియోజకవర్గంలోని ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భాలు లేవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి అన్నారు. శుక్రవారం లంబాడిపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టు పార్టీ ఓట్ల తోని గెలిచి అవసరం తీరాక తమ పార్టీ కార్యకర్తలనుగాని నాయకులనుగాని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విధానం ఓడ్డు ఎక్కదాకా ఓడ మల్లప్ప ఒడ్డు దిగానక బోడమల్లప్ప అనే సామెత లాగా రాష్ట్ర మంత్రి విధానముందని విమర్శించారు. అభివృద్ధి విషయంలో గాని కార్యకర్తల సమస్యల విషయంలోగాని ఇప్పటి వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఎక్కడ కూడా తమ పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి చర్చించిన సందర్భం లేకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో దేశంలో ఇండియా కూటమిగా ఏర్పడి కేంద్రంలో అధికారంలో రావాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గ వచ్చేసరికి కమ్యూనిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను అగౌరవపరిచే విధంగా వ్యవహరించడం, తమకు ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలకు పట్ల సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయానికి, తమ పార్టీ నిర్ణయానికి తీసుకున్న ఆయా పార్టీల ఉమ్మడి నిర్ణయాలు కట్టుబడిన తమను పట్టించుకోకుండా నియంతల వ్యవహరిస్తున్న పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ నియోజకవర్గంలో తగిన బుద్ధి చెప్పడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడా శ్రీధర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్

**సూర్య, రాయికల్**



ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోడలు తాటిపత్రి శేరిస్మ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించడానికి నాటి యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థిక భరోసా కల్పించిందని ఆమె అన్నారు. రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే సిలిండర్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. పెన్షన్ రాని మహిళలకు నెలకు 2500 అందించనుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు కనీస దినసరి వేతనం 400 రూపాయలకు పెంచడం జరుగుతుందన్నారు. బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ నిజామాబాద్ లో ఉండడం వల్ల బీడీ కార్మికులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసు,ఈఎస్ఐ హాస్పిటల్ ను జగిత్యాల కు తీసుకురావడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి, కూడా రాష్ట్రంలో కేసీఆర్ పాలించి ప్రజలకు చేసిందేమీ లేదని,కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించారని ఆమె విమర్శించారు. కేసీఆర్ తమ కుటుంబానికి ఆస్తులు సంపాదించి పెట్టారని, కానీ పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకొని ప్రజా నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. బడుగు బల హీన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్న జీవన్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి హరిత రెడ్డి, డాక్టర్ గురువారెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్రావు, కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మాజీ జడ్పీటిసి గోపి మాధవి,గోపి రాజరెడ్డి, దిండిగాల రామస్వామి గౌడ్,కొయ్యడి మహిపాల్ రెడ్డి, ప్రసాద్, దుంపల స్వామిరెడ్డి, సోమ వెంకటేష్, బొలిశెట్టి గంగారాం,మల్లిక్ అహ్మద్, దుంపల నర్సారెడ్డి, ముక్కెర నరేష్,మాద నారాయణ, నీలి ఆనందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కు అండగా నిలవాలి

## - బిఆర్ఎస్వీ

**సూర్య, హుజురాబాద్**

అసెంబ్లీ ఎన్నికల ముందు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచిపోయిందని, కాంగ్రెస్ తో పని చేయించుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ కు అండగా నిలవాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించిందని అన్నారు. చల్లగా ముందుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఖచ్చితంగా గెలవాలని అన్నారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు రాలేదు గానీ, కాంగ్రెసోళ్ల లూటీలు మొదలైనయ్ అని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువత ఓట్లు దండుకొని నేడు మేము భృతి గురించి హామీ ఇవ్వలేదని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కల్లాల వద్ద ధాన్యం కుప్పలను పెట్టి రైతులు రోజుల తరబడి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రైతులకు నేటికి రైతుబంధు రాలేక అప్పులు చేసి తిరిగి కట్టలేక అరిగోస పడుతున్నారని అన్నారు. కాల్వల్లో నీళు లేక ఆలస్యంగా వేసిన పంటలకు చివరి తడి సాగు నీరు అందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీరు లేక ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. నామ మాత్రంగా పలుచోట్ల కొన్న పంటకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని రైతులు వాపోతుండగా, కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు ఇన్ని కష్టాలు పడుతుండగా ఇంకా కాంగ్రెస్ కు ఓటెందుకు వేయాలో చెప్పాలని అన్నారు. నేడు పిడికిలెత్తి తమ వెంట నడిచిన కేసీఆర్ కు రైతులు జేజేలు పలుకుతున్నారని, కేసీఆర్ పాలనను గుర్తుకు తెచ్చుకుని సంబరపడుతున్నారని అన్నారు. పదేండ్లలో రెండేసి పంటలు ఎలా పడించుకోగలిగామో, ఇప్పుడు తొలిపంటకే ఎలాంటి కష్టాలు పడుతున్నామో గుర్తు చేసుకోవాలని అన్నారు.



రెండు దశాబ్దాల క్రితం కేసీఆర్ పాదయాత్ర చేసిన తర్వాత తమ బతుకులు బాగుపడ్డట్టుగానే.. కళతప్పిన తమ బతుకులు ఇప్పుడు మళ్లీ కేసీఆర్ బస్సు యాత్రతో గాడినపడతాయని ప్రజలు ఆశగా ఉన్నారని చెప్పారు. వచ్చే నెల 2న సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో సాయంత్రం రోడ్ షోకు పార్టీ అధినేత కేసీఆర్ వస్తారని గుర్తు చేశారు. రోడ్ షో అనంతరం వీణవంకలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలతో మాట్లాడి స్థానిక పరిస్థితులు అడిగి తెలుసుకుంటారని, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, తరలి వచ్చి కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు.

# సింజెంటా NK 7884తో అధిక దిగుబడులు

## - మల్రివానిపల్లిలో మొక్కజొన్నక్షేత్రప్రదర్శన
## - టెర్రిటరీ మేనేజర్ పోతావేణి సతీష్
## - యువరైతు గణపతి రెడ్డికి ఘన సన్మానం

**సూర్య ఇల్లందకుంట**



సింజెంటా NK 7884తో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని టెర్రిటరీ మేనేజర్ పోతావేణి సతీష్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్రివానిపల్లిలో కలాల గణపతి రెడ్డి అనే యువ రైతు తన వ్యవసాయ భూమిలో వేసిన సింజెంటా NK 7884మొక్కజొన్న పంటలో క్షేత్ర ప్రదర్శనను పెద్ద ఎత్తున నిర్వహించారు .సింజెంటా NK 7884మొక్కజొన్న రకం సమానమైన కంకులు,అధిక బరువైన గింజలతో అధిక దిగుబడి,ఎటువంటి తెగులు లేకుండా రోగని రోధక శక్తిని కలిగి ఉంటుందన్నారు. అదేవిధంగా పురుగుతాకిడి లేకుండా ఎకరానికి 48క్వింటాళ్ల అధిక దిగుబడి వస్తోందని టెర్రిటరీ మేనేజర్ మేనేజర్ సతీష్ అన్నారు. ఈ మొక్క జొన్నని యేసంగి కాలంలో వేసుకోవచ్చని తెలిపారు. వాన కాలంలో NK 6668 ప్లస్, NK 6802 రకం విత్తనాలు వేసుకోవచ్చు అని తెలిపారు. రైతు గణపతి రెడ్డి మాట్లాడుతూ పంట దిగుబడిని మిగతా రైతులకు వివరించారు. ఆర్గనైజర్ గుండెల్లి రాజు రైతులకు అర్థమయ్యే విధంగా కంకులతో చిత్రపటాలు వేసి వివరించారు .అనంతరం గణపతి రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ జయవీర సత్యనారాయణ, డీలర్ తిరుమల సీడ్స్ రామకృష్ణ, రైతులు ఏనుగు అభిలాష్ రెడ్డి నర తిరుపతి రెడ్డి,గంధం నారాయణ,గంధం రాములు, తాడం వెంకటేష్,తిరుపతి రెడ్డి, అమరేందర్ రెడ్డితోపాటు భోగంపాడు,సీతంపేట, మల్రివానిపల్లి, బంజరపల్లి గ్రామ రైతులతోపాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.ల

# ప్రగతిలో అలరించిన"ఆశాంకుర" వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆశాంకుర -2024 కల్చరల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2023- 24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో బహుకరించారు. అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసి,మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పప్పెట్ డాన్స్, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపే నృత్యం, కాంచన నృత్యం, తండ్రి కూతుర్ల ప్రేమను తెలిపే పాటలు,జానపద నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పాఠశాల పై ఉన్న నమ్మకమే ఆశాంకుర అని,విద్యార్థులలో దాగి ఉన్న నృత్య కళలను వెలికి తీయడం కోసమే ఆశాంకుర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువా,మెమొంటోతో యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణితం అవగాహనతో సులభం

**సూర్య జగిత్యాల**



గణిత భోదనలో ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులు భోదకులు నేర్పించినప్పుడే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కాలేజీ సమావేశ మందిరంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణిత భోదనలో నిష్ణాతులైన అధ్యాపకులను కాలేజీ యాజమాన్యం సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గణిత సమస్యలను సులభంగా చేసేందుకు నేతాజీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.గంగాధర్ రూపొందించిన భోదన పద్ధతులను అభినందించారు. ప్రస్తుత పోటీని తట్టుకోవడానికి కొత్త విధానాలను అన్వేషించి గణిత అధ్యాపకులు అమలు చేసినప్పుడే విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలేజీ కాలేజీ కరెస్పాండెంట్ సింగం భాస్కర్,ప్రిన్సిపాల్ గంగాధర్,టీ బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,మహిళా జేఏసి జిల్లాఅధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు వెలుముల ప్రకాష్ ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, అధ్యాపకులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీఅధ్యక్షుడు ధోనూరి భూమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే

**- పథకాల పేరుతో ప్రజలను ఆగం చేయాలని చూస్తాండ్లు - ఓట్లు వస్తనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకస్తానయ్**

**- వంద రోజుల్లో ఏ ఒక్కటి అమలు చేయని దుస్థితి కాంగ్రెస్‌ది - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట, నాగారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేస్తారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్



విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసి కొట్లాటలు పెట్టిస్తున్నారని, ఇటీవలి కాలంలో అనేక సంఘటనలు ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలు, వాళ్ళ భర్తలు కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, మనస్సున్న మారాజు కొప్పుల ఈశ్వర్‌కు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**-కాంగ్రెస్ లో చేరిన కొడిమ్యాల ఎంపిపి, పలువురు నాయకులు**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్లమెంటు ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు 500 మంది బిఆర్ఎస్ పార్టీ ని%జ%వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొడిమ్యాల ఎంపిపి మెన్నేని స్వర్ణలత రాజానర్సింగరావు, వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి ముమ్మాడి రామస్వామి,ఎంపిటిసి



సభ్యులు చీకట్ల సింధు, సామల లక్ష్మణ్, సుజాత వినోద్, సుజాతశోభన్, మ్యాక మరియారవీందర్, నాయకులు నసీరుద్దీన్, అంబటి లతతిరుమలేష్, సామంతుల ప్రభాకర్, ఎల్లయ్య, పులి మనోహర్, బొడ్ల సతీష్, దొంత రవేణి పుష్పదేవయ్య, సమిరిశెట్టి విమల సురేష్, వికృతి నాగరాజు,నేరెళ్ల మహేష్,సింగిల్ విండో డైరెక్టర్ లు దుబ్బాక రాధ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వీరికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్టప ్డ్డ కార్యకర్తలకు విలువ లేదని పేర్కొన్నారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి అవకాశం ఇస్తూ, పార్టీ కోసం కష్ట పడ్డ వారిని నిర్లక్ష్యం చేశార న్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకు ల ఒంటెద్దు పోకడతో విసిగిపోయినట్లు తెలి పారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మ కంతో ఆ పార్టీలో చేరినట్లు నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. పార్లమెం టు ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి చెందడం ఖాయమ న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పిసిసి కార్యదర్శి గోగూరీ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లీఖార్జున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి

**- జెడ్పి చైర్ పర్సన్ వసంత సురేష్**

**సూర్య, రాయికల్**

కెసిఆర్ హయాంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చూసి ఎంపీ అభ్యర్థికి ఓటేయాలని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండలంలోని మైతపూర్,చర్ల కొండాపూర్, ఇటిక్యాల గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులకు,కార్యకర్తలకు రానున్న ఎన్నికలో అనుసరించాల్సిన విది విధానాలను బి ఆర్ ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసే విధంగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని మార్గ నిర్దేశం చేశారు. జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి జడ్పీ చైర్మన్ దావా వసంత,జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి,



రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఆయా గ్రామాల లో ఉపాది హామీ పని కూలీలతో కలిసి మాట్లాడి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలనీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ లావుద్య సంధ్య రాణి,రాయికల్ మండల శాఖ అధ్యక్షులు కోలా శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శివానీతి గంగారెడ్డిదేవుని రవి,వెల్మల ప్రతాప్ రెడ్డి,చర్ల కొండాపూర్ మాజీ ఉప సర్పంచ్ ఏసాల సాయి రెడ్డి,చంద్ర శేఖర్,లావణ్య వేణు,తురగ శ్రీధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, మాజీ డైరెక్టర్ జోగిన పెల్లి తిరుపతి, మండల ఉపాధ్యక్షులు మర్రి పెల్లి శ్రీనివాస్ గౌడ్, గంగుల శ్రీనివాస్, గంగాధర్, సీనియర్ నాయకులు గంగాధర్,గంప ఆనందం,హనండ్ల శ్రీధర్,డాక్టర్ గంగాధర్,మహిళా నాయకురాలు చందా రాధా,తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**సూర్య జగిత్యాల**



సెక్టోరల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల గైడ్ లైన్స్ చదవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం ఐడివోసి సమావేశ మందిరంలో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ సెక్టోరల్ అధికారికి ఎన్నికలకు సంబంధించిన విధులు తెలిసి ఉండాలని, గైడ్ లైన్స్ చదవాలని అన్నారు. తన పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు పరిశీలించి, లేని సదుపాయాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సి.సి.కెమెరాలు వంటి వాటిని పరిశీలించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం పూట, సాయంత్రం పూట వచ్చే ఆస్కారం ఉంటుందని, ఒకేసారి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లు పరిశీలించు కోవాలని తెలిపారు. ఉదయంపూట ఓటు హక్కు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నా మని తెలిపారు. పోలయిన ఓట్ల వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంపవలసి ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, సెక్టో రల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించు కోవాలనీ, సరిగా అన్ని సౌకర్యాలు ఉన్నట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వంశీ గెలుపు కు కృషి

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ కోరారు.

పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ, మండల ఎన్ ఎస్ యూ ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ హాజరయ్యారు. విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ ఎన్ ఎస్ యూ ఐ పోరాడుతుందని, యువత రాజకీయాల్లోకి రావాలని రాజకీయాల్లోకి రావాలనుకునె యువతకు ఎన్ ఎస్ యూ ఐ తొలి పెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, పెనుకొండ ప్రణయ్, ఈగ ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యమ అనిల్ కుమార్, సాయి కుమార్ జిల్లా సెక్రటరీ మదాసి శ్రవణ్ రాజ్ మరియు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్ పాల్గొన్నారు.

## జిల్లాలో కొనుగోళ్లు వేగవంతం

**- డిఆర్డిఓ సంపత్ రావు**



**సూర్య జగిత్యాల**

జిల్లా లో ఐకెపి మహిళ గ్రామ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం 137 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ వేగవంతంగా చేయడం జరుగుతుందని డిఆర్డివో సంపత్ రావు అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్, అంబారీ పెట్ లోని కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఇట్టి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేయడం జరుగుతుందని ఇప్పటివరకు 1.63లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని అన్నారు.రైతులు తమ పేరు నమోదు సమయంలోనే ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు నిర్వహకులకు ఇవ్వాలని, సిబ్బంది ఎప్పటికప్పుడు టాబ్ డేటలో ధాన్యం వివరాలు నమోదు చేయాలని, తద్వారా రైతులకు డబ్బులు త్వరగా ఖాతాలో జమ అవుతాయని అన్నారు. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ, పుస్తకాల నిర్వహణ, నాణ్యత ప్రమాణాలు, తూకం,మౌళిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. వారితో ఎపియం వి.గంగాధర్, సి.సి.లు గంగారాం, విద్య సాగర్,వి.ఓ.ఏ.లు బి.విజయ,పావని,యం. విజయ, శేఖర్, కమిటీ సభ్యులు, రైతులు,కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీలంక వధువు.. తెలంగాణ వరుడు

**- ఎల్లలు దాటిన ప్రేమ, ఒక్కటైన వేళ. - హిందూ సాంప్రదాయపద్ధంగా ఘనంగా వివాహం. - హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య, రాయికల్**

ప్రేమకు అవధులు లేవు అనడానికి నిలువెత్తు నిదర్శనం ఈ జంట. శ్రీలంకలో పుట్టిన అమ్మాయి తెలంగాణలో పుట్టిన అబ్బాయి ఉపాధి నిమిత్తం విదేశాల్లో పనిచేస్తుండగా వారి మధ్య చిగురించిన ప్రేమ వివాహానికి దారి తీయగా ఇరువురి కుటుంబ సభ్యుల ప్రోద్బలంతో నేడు కలియుగ దైవం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఒక్కటయ్యారు.అబ్బాయికి తల్లిదండ్రులు ఎవరూ లేకపోవడంతో సొంత అక్క బావలు అండగా నిలిచి వరుడు పెళ్లిని ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి( పడమర) గ్రామానికి చెందిన జోరిగే అశోక్,శ్రీలంక దేశానికి చెందిన సమన్వి అలియాస్ మరియా లు స్వదేశాల్లో చదువుకొని, ఉపాధి నిమిత్తము జోర్డాన్ దేశానికి వెళ్లగా, వారిద్దరి మధ్య అక్కడే ప్రేమ చిగురించింది.వారు ఇరువురు తమ తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఒప్పించడానికి వారి వారి



స్వస్థలాలకు తిరిగివచ్చారు.ఇదే నేపథ్యంలో అమ్మాయి సమన్వి తమ తల్లిదండ్రులతో కలిసి దుబాయ్ దేశంలో నివాసం ఉండగా వారి తల్లిదండ్రులను ఒప్పించి మెప్పించి అశోక్ నీ దుబాయ్ రప్పించేందుకు వీసాను పంపింది.అక్కడ అమ్మాయి అబ్బాయి ఇద్దరు కలిసి అమ్మాయి వారి తల్లిదండ్రుల ప్రోద్బలంతో భారతీయ సంస్కృతి పద్ధతిలో వివాహం చేసుకోవడానికి ఒప్పించారు. దీంతో వరుడు అశోక్ తన తల్లిదండ్రులు మరణించడంతో వారి అక్క బావ అయినా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన చేగంటి శేఖర్,పూజిత లకు తెలపడంతో, వారు వదువు వరుడికి పెళ్లి చేసేందుకు ముందుకు రావడంతో,వదు వరులు ఇద్దరికీ అక్క బావ కుటుంబ పెద్దలుగా మారి హిందూ సాంప్రదాయ బద్ధంగా మండలంలోని భూపతిపూర్ గ్రామ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఘనంగా వివాహాన్ని జరిపించారు.ఇట్టి వివాహ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి మండల అధ్యక్ష కార్యదర్శులు చేగంటి శేఖర్, మచ్చ సందీప్, గ్రామ మాజీ సర్పంచ్లు వాసరి రవి, దశమందం వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ బెజ్జంకి మోహన్,మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ఆర్ఎంపి పి.ఎం.పి మండల నాయకులు ఈదుల లక్ష్మణ్ కుమార్ గోవర్ధన్,స్థానిక నాయకులు కోలరాజు, లక్ష్మీపతిరావు,ఎనిగంటి రవి, రాములు, రాజేందర్ మధు,మహేష్,ఎనుగంటి రాజు, స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**సూర్య, వీణవంక:**



ఫోర్జరీ కేసులో ఇద్దరు అరెస్టు అయిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..... వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం రాజయ్య తన 2.26 ఎకరాల వ్యవసాయ భూమిని ఆర్థిక అవసరాల నిమిత్తం అదే గ్రామానికి చెందిన మేకల మోహన్ రెడ్డికి 1.13 ఎకరాలు, కొలిపాక రామస్వామి కి 1.13 ఎకరాలు అమ్మి వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశాడు. కానీ ఇది నచ్చని దూలం రాజయ్య మేనల్లుడైన బొంగోని స్వామి మరో ముగ్గురితో కలిసి గతంలో వీణవంక మండల డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డితో, ధరణి ఆపరేటర్ అరుణ్ చౌదరితో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. దీంతో డిప్యూటీ తహశీల్దార్ కు, ధరణి ఆపరేటర్ కు రెండు లక్షల రూపాయలకు మాట్లాడుకొని పథకం ప్రకారం మేకల మోహన్ రెడ్డి, కొలిపాక రామస్వామి లకు రిజిస్టర్ డాక్యుమెంట్ ఇవ్వకుండా మీరిద్దరూ మళ్ళీ వేలిముద్రలు వేస్తే ఒరిజినల్ డాక్యుమెంట్ వస్తుందని మోసపూరితమైన మాటలు చెప్పి వారిని నమ్మించి మళ్ళీ వారిద్దరి వేలిముద్రలు తీసుకొని మేనల్లుడు అయిన బొంగోని స్వామికి 2.26 ఎకరాల భూమిని అమ్మినట్లుగా వారిద్దరి ఫోటోలు అంటించి ధరణి ఆపరేటర్ చేత సంతకాలు చేయించి మోస పూర్తిగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాగా మేకల మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేసి శుక్రవారం బొంగోని స్వామి, ధరణి ఆపరేటర్ కొంకటి అరుణ్ చౌదరి లను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు పంపామని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ కేసుకు సంబంధం ఉన్న మిగతా నేరస్తులు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.

## భార్యను చంపిన కేసులో భర్తకు జీవితఖైదుతో పాటు 2000 రూపాయల జరిమానా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆదిలాబాద్ జిల్లా వడాల గ్రామానికి చెందిన దొకే వసంత అలియస్ మొహమ్మద్ సబీనా అదే గ్రామానికి చెందిన మొహమ్మద్ షబ్బీర్ తో వివాహమై కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామంలో నివాసముంటున్నారు . వీరివురికి ముగ్గురు సంతానం. కూలీ పని చేసే భర్త మద్యానికి బానిసై రోజూ మద్యం సేవించి ఇంటికొచ్చే వాడని ఇంట్లో భార్యను కొట్టేవాడని అదే క్రమంలో 2015 వ సంవత్సరం అక్టోబర్ నెల 14 వ తేదీన ఇంట్లో భార్య భర్తలిద్దరికి జరిగిన గొడవలో భర్త మొహమ్మద్ షబ్బీర్ రోకలిబండ తో భార్య సబీనా తలపై మోదడంతో తలకు తీవ్ర గాయమవగా ఆసుపత్రికి తరలించగా అదే రోజు మృతి చెందినదని దొకే వసంత అలియస్ సబీనా తండ్రి బక్కయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని కోర్ట్ లో హాజరు పరిచారు. పలుమార్లు హాజరైన నిందితుడికి శుక్రవారం నాడు గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్ట్ జడ్జి నిందితుడికి జీవిత ఖైదు తో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించారు. పై కేసులో నిందుతుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఎస్సై ఉపేంద్రాచారి కోర్టు డ్యూటీ ఆఫీసర్ మధుసూదన్ , కోర్ట్ మోనిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ లను పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు.

## విష పురుగు కుట్టి మహిళ మృతి

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మన్నేంపల్లి గ్రామానికి చెందిన మోతె మల్లమ్మ అనే మహిళ ఇంటి ముందు నిమ్మ చెట్టు దగ్గర చెత్తను శుభ్రం చేస్తుండగా కుడిచేయి అరచేతిలో విషపురుగు కుట్టినది. వెంటనే కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మరణించింది.కొడుకు కొమురయ్య ఫిర్యాదు మేరకు ఎల్ఎండి ఎస్ఐ చేరాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, దళారులకు కొమ్ముకాస్తున్న సబ్ రిజిస్టర్

**- సబ్ రిజిస్టర్ పై సీఎంకు ఫిర్యాదు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా లే - అవుట్లు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, దళారులకు సహకరిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్న హుజురాబాద్ సబ్ రిజిస్టర్ మక్సుద్ అలీ పై చర్య తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఫిర్యాదు చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటి పరిధి, చుట్టు ప్రక్కల గ్రామ పంచాయితీ పరిధిలో ధనార్జననే ధ్యేయంగా పెట్టుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రైతులు వద్ద తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లే - అవుట్లు చేస్తు ప్లాట్లు విక్రయాలు చేస్తున్నారని, బోర్నపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెం. 324లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతు వద్ద ఎ.3-20 గుం.ల వ్యవసాయ భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని రెవెన్యూ సబ్ రిజిస్టర్ అధికారులకు మామూలు ఇచ్చి నాలా దరఖాస్తు చేసి వేర్వేరు పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించారని, మూడున్నర ఎకరాల భూమిలో లే - అవుట్ చేయాలంటే 30 ఫీట్ల రోడ్, ఇందులో నుండి మున్సిపాలిటికి 10 శాతం భూమిని అప్పగించాలని, రోడ్లు, డ్రైనేజిలు నిర్మించాలని, విద్యుత్, త్రాగునీరు, పార్కు మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి మౌళిక సౌకర్యాలు కల్పించకుండా అక్రమ లే - అవుట్లు చేసి కోట్లాది రూపాయలు లావాదేవీలు చేశారని, దీనికి మున్సిపల్ అధికారులు సహకరించారని, హుజురాబాద్ నుండి కరీంనగర్ పోవు మెయిన్ రోడ్డులో గల సర్వే నెం. 2417, 2418/1/2/3/4 ఎ.12.00లు వరంగల్ రోడ్ భూములను సర్వే నెంబర్ 2415, 2416, 2417 ఎ. 7-12 గుం.లు ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు వదలి పెట్టలేదని, దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను దళితుల వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారులు వీరికి ఉన్న రాజకీయ అండదండలతో వారిని బెదిరించి అట్టి భూమిని అక్రమ లే అవుట్లు చేసి విక్రయాలు చేసే ప్రయత్నము చేస్తున్నారని, హుజురాబాద్ పట్టణ శివారులోని రంగాపూర్ గ్రామపంచాయితీ పరిధిలో సర్వే నెం. 324లో ఎ. 5-00, 324/1/ 1/1/2,



ఎ.3-00లు ఒక మున్సిపాలిటి మాజీ ప్రజాప్రతినిధి కూడా రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఒక రైతు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ లే - అవుట్లు చేసి విక్రయాలు చేసినారని, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని, ధర్మారం రెవెన్యూ పరిధిలోని సర్వేనం. 887, 629, 865 లలో సర్వే నెం. 431, 368, 389, 92,93 ధర్మారం, రామన్నపల్లి, ఆబాది జమ్మికుంట, హుజురాబాద్ రోడ్, కోరపల్లి రోడ్ లో గల భూములను, ప్రభుత్వ భూములను, శిఖం భూములను కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ లే - అవుట్లు చేసి, ప్లాట్లు పెట్టి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించినారని, అక్రమాలకు సహాయం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎం కి ఇచ్చిన ఫిర్యాదులో సమ్మిరెడ్డి కోరారు. అంతేకాక ఈ అక్రమాలపై పలువురు ప్రిన్సిపల్ సెక్రెటరీలకు, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పలువురిని పరామర్శించిన జెడ్పి చైర్మన్ పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం, కమాన్పూర్ మండలంలోని పలువురిని జెడ్పి చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. సెంటినరీ కాలనీ లోని టిబిజికెఎస్ నాయకులు పింగళి సంపత్ రెడ్డి భార్య కు ఇటీవల శస్త్ర చికిత్స జరగగా వారిని పరామర్శించారు. టిబిజికెఎస్ నాయకులు సుద్దాల తిరుపతి ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు. రామయ్య పల్లె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దాడి శంకర్ ను పరామర్శించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో తన్నీరు అనురాధ, తోట రవి, కటకం రాజలింగు లు ఇటీవల మరణించగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. రామగిరి మండలం సెంటనరి కాలనీ (వకీల్ పల్లి ప్లాట్ లలో) పెయ్యాల ఓదెలు మనవరాలు కర్ణవేదన మహోత్సవంలో పాల్గొని చిన్నారిని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆశీర్వదించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో మట్ట నరేష్ - రమ్య వివాహం ఇటీవల జరుగుగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో బండి శ్రీకాంత్ - అమూల్య వివాహం ఇటీవల జరుగుగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామంలో గాండ్ల రజిత-రాజు పుత్రిక లాస్య-రాకేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆశీర్వదించారు.

## రాజీనామా యోచనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు?



**సూర్య కోనరావుపేట**

బీఆర్ఎస్ కోనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సమాచారం.గత మూడేళ్లుగా దేవయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు.మండలంలోని పార్టీ ముఖ్య నేతల వైఖరి తో అసంతృప్తి చెంది మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాల్లో తనకు సమాచారం ఇవ్వకుండా కొందరు నాయకులు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని దీంతో తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు పలువురు నాయకుల వద్ద వాపోయినట్లు సమాచారం.

## కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి మద్దతుగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించుటకు పిసిసి ఆదేశాల మేరకు నియమించిన సమన్వయ కమిటీ సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నివాసంలో మొదటిసారిగా సమావేశమై ప్రచార నిర్వహణలో అనుసరించవలసిన వ్యూహంపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సమన్వయకర్త వైద్యుల అంజన్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నడిపెల్లి అశోక్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సయ్యద్ వాజుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ నామినేషన్ల పరిశీలన పూర్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం పూర్తయింది. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అభ్యర్థులు, వారి తరఫున హాజరైన ప్రతినిధుల ముందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమాన్ని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పర్యవేక్షించారు. పార్లమెంటు స్థానానికి మొత్తం 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లు దాఖలు చేశారు. క్రమ పద్ధతిలో వాటిని పరిశీలించి వివరాలు, పత్రాలు సక్రమంగా ఉన్న నామినేషన్లను అధికారులు ఆమోదించారు. లోపాలున్నా, సరిగా వివరాలు సమర్పించని 20 మంది నామినేషన్లను తిరస్కరించారు. ఒక్కొక్క నామినేషన్ పత్రానికి సంబంధించి వివరాలు.. పత్రాలు సక్రమంగా ఉన్నాయా.. లేదా అని జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల లో 53మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, సక్రమంగా వివరాలు లేని 20 మంది నామినేషన్లను తిరస్కరించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. 33 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు పేర్కొన్నారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్ అమౌంట్ ను తిరిగి చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎందుకు నామినేషన్ తిరస్కరణకు గురైందో అందుకు సంబంధించిన వివరాలను కూడా అభ్యర్థులకు అందిస్తామని పేర్కొన్నారు.



**29వ తేదీ మూడు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు..**

నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత నుంచి ఎవరైనా అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసిన తర్వాత మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శనివారం, ఆదివారం సెలవు ఉంటుందని తెలిపారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల్లోగా నామినేషన్లను అభ్యర్థులు ఉపసంహరించుకో వచ్చని పేర్కొన్నారు. సెలవు రోజుల్లో ఉపసంహ రణకు చాన్స్ ఉండదని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరి పాటించాలని పేర్కొన్నారు. 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల్లోగా మాత్రమే ఉపసం హరించుకునేందుకు గడువు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమయం మించిన తర్వాత వచ్చి ఇబ్బందులు పడవద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, పలువురు అధికారులు, అభ్యర్థులు ప్రతినిధులు పాల్గొన్నారు.



## తనిఖీలలో జప్తు చేసిన నగదులో 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 19 లక్షల 78 వేల 130 రూపాయల్లో, 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 19 లక్షల 78 వేల 130 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి,7 లక్షల 45 వేల 500 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 12 లక్షల 32 వేల 630 రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పదిహేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 86 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## డాక్టరేట్ పొందిన అధ్యాపకునికి సన్మానం

**సూర్య మెట్‌పల్లి**

జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో అధ్యాపకుడి గా పని చేసి న ఎమ్. రాజశేఖర్. పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొంది న సందర్భంగా జ్ఞానో దయ కళాశాలలో కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బండారి కమలాకర్, బత్తిని మహేందర్, ప్రిన్సిపాల్ కేవి. సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ఔదార్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల వచర్ల గ్రామంలోని కృష్ణవేణి పాఠశాల విద్యా ర్థుల ఔదార్యాన్ని చాటుకు న్నారు. కృష్ణవేణి టాలెం ట్ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న విద్యార్థిని సహస్ర , 1వ తరగతి చదువుతున్న విద్యార్థి రియాన్ష్ వారి తండ్రి అయిన కన్నాల రమేష్ పాంక్రియాటిస్ బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 14వ తేదీన సాక్షి దినపత్రిక లో “ఆదుకోండి” కథనం కి స్పందిస్తూ కృష్ణవేణి విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు మేనేజ్మెంట్ తరపున సేకరించిన రూ.15,000/- లను కన్నాల.రమేష్ సోదరుడు అయిన కన్నాల సంపత్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ప్రాజెక్టును సందర్శించిన సిఅండ్ఎండి వరుణ్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వరుణ్ రెడ్డి శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టుకు చేరుకున్న వరుణ్ రెడ్డికి ఇక్కడి ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇక్కడి 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను సందర్శించి, ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ, పనితీరు వివరాలను వరుణ్ రెడ్డి కి ఎన్టీపీసీ అధికారులు వివరించారు. అనంతరం పడవ ద్వారా తేలియాడే సోలార్ ప్లాంట్ సైట్‌ను కూడా సందర్శించిన వరుణ్ రెడ్డి ఎన్టీపీసీ అధికారులను ప్రశంసించారు. తదుపరి తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, ఓఅండ్ఎం బృందంతో మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ, ప్లాంట్ యొక్క ముఖ్య లక్షణాలపై సంక్షిప్తంగా వరుణ్ రెడ్డికి అధికారులు వివరించారు. తరువాత యూనిట్-1 బాయిలర్ యొక్క వివిధ ఏరియాలు, స్థానాలను టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఅండ్ఎండి సందర్శించారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

**- పెద్దపల్లి పార్లమెంటు సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌలభ్యం నిమిత్తం అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి పట్టణం, రాఘవపూర్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సదుపాయాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్ , వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల క్యూ లైన్ వద్ద కూడా టెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, ఓటర్ క్యూ లైన్లలో కూడా త్రాగునీరు అందుబాటులో ఉండాలని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్, కరెంట్, త్రాగునీరు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామానికి చెందిన పున్నం సత్తెమ్మ(51) శుక్రవారం రోజున బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం గ్రామంలో నివాసం ఉంటున్న సత్తెమ్మ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. వైద్యానికి డబ్బులు ఎక్కువ అవుతున్నాయని మనస్పర్ధ చెంది జీవితంపై విరక్తితో గ్రామంలో గల వ్యవసాయంలో బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎల్ఎండి ఎస్సై చేరాలు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ ఎస్ హయాంలో రైతులకు న్యాయం...

**-బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బిఆర్ఎస్ హయాంలోనే రైతులకు సాగునీరు రైతుబంధు రైతు బీమా అందించి న్యాయం చేసిందని బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తాలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కోటి ఇరవై లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చిన ప్రభుత్వం బీ ఆర్ ఎస్ , కాంగ్రెస్ వచ్చింది అన్ని ఆగినయ్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం, బీ ఆర్ ఎస్ రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలి, ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. బీ ఆర్ ఎస్ గెలిస్తే తెలంగాణ అస్తిత్వం నిలబడుతుందని, కాంగ్రెస్ చేసిన 420 వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ నాయకులు కార్యకర్తలు వున్నారు.



## కొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోనిబాల్ నగర్ లో ఇటీవల దుబాయిలో మృతి చెందిన దురుశేటి కొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ శుక్రవారం రాత్రి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ మృతుడు కొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వం పక్షాన అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. పరామర్శలో వారి వెంట మాజీ ఆలయ ధర్మకర్త దురిశేటి అరుణ్ తేజ చారి, కనికరపు రాకేష్,గంటాల ప్రకాష్, అన్నారం శ్రీనివాస్,అరుణ తదితరులు ఉన్నారు.

## 138 వ మేడేను సింగరేణి కార్మిక వర్గం విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిర్వహించే 138 వ మేడేను సింగరేణి కార్మిక వర్గం విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో మే-డే పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ ప్రైవేటు సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేస్తూ కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలు తీసుకువచ్చి శ్రమదోపిడి కి కార్మికులను గురి చేస్తున్నారన్నారు. గత 16 సంవత్సరాలుగా కార్మిక వర్గానికి వేతనాలు పెంచకపోగా మార్కెట్ లో కార్మిక కుటుంబాలు కొనే పరిస్థితి లేనట్టుగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం జరుగుతుందని అన్నారు. కాబట్టి కార్మిక వర్గం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులు ఎన్.సత్తి, సమ్మయ్య, గట్టు మురళి, దుర్గయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.